విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, మే 2023

అకాల వర్షం..అపార నష్టం

విశాలాంధ్ర - గుంతకల్లు : జిల్లాలో అకాలవర్షానికి భారీ పంట నష్టం వాటిల్లిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు అన్నారు. ఈ వాతావరణానికి ఉరుములు, మెరుపులతో కూడినా గాలివానతో జిల్లా వ్యాప్తంగా, వ్యవసాయ పంటలు నేలకొరిగి నష్టపోయిన పంటల పరిశీలనలో బాగంగా శుక్రవారం మండలంలోని వైటి చెరువు గ్రామంలో మొక్కజొన్న పంట, వరి పంటను ముఖ్య అతిథులు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, రైతు సంఘం నియోజికవర్గం నాయకులు ఉమ్మర్ బాషా, సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్ పరిశీలించారు. ఈ సందర్భంగా బి.గోవిందు మాట్లాడుతూ...జిల్లాలోని గుంతకల్లు మండలంలో వైటి చెరువు, పి.కె.చెరువు,నాగసముద్రం వివిధ గ్రామాలలో గుత్తి,పామిడి మండలాల్లో అదే విధంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో వందలాది ఎకరాల్లో మామిడి,అరటి, బొప్పాయి, వరి మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షానికి గుంతకల్లు మండలంలోని వివిధ గ్రామ ప్రాంతాలలో దాదాపు 1300వందల ఎకరాలలో వరి పంట చేతికి వచ్చే సమయంలో నేలకొరిగిందన్నారు. నష్టపోయిన రైతులు లబోదిబోమంటున్నారు.ఎకరాకు దాదాపు రూ.65వేలు నష్టం వాటిల్లు తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో దాదాపు వందల ఎకరాలలో చెట్లు నేలకొరిగాయని అన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడంతో రైతులు తమకు జరిగిన నష్టాన్ని ఎలా తీర్చు కోవాలో అర్థం కావడం లేదని అన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో ఆరుగాలం కష్టపడి పంటించుకున్న పంట చేతికి అంది వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం తో పంట నేలకొరిగి తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పంట పండించుకోవడా నికి విత్తనాలు కూడా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పంట పరిశీలనలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్,సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురళికృష్ణ,చెన్నప్ప కొట్టాల బాషా, పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లను వేధించిన బీజేపీ ఎంపిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ అను బంధం ఎపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎపి మహిళా సమాఖ్య, సీపీఎం అనుబంధం ఐద్వా, శ్రీవిముక్తి సంఘం నేతలు కళ్ళకు గంతలు కట్టుకుని కేంద్రంపై నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలపై అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయని ఘాటుగా విమర్శించారు. ప్రజలకు మార్గదర్శిగా ఉండాల్సిన బాధ్యత కలిగిన ఎంపి మహిళా మల్లయోధుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఎంపి బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌పై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని భవిషత్‌లో ఇలాంటి వికృత కార్యాలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, ఐద్వా నాయకురాలు సావిత్రమ్మ, మహిళా సంఘాల నేతలు రామాంజినమ్మ, నాగవేణి, యశోదమ్మ, నళిని,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు : ఈనెల 15 నుంచి రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్లు ఏవో వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. రైతులకు ప్రభుత్వ సబ్సిడీతో రూ.1674 ఉందన్నారు. ఒక పాస్ పుస్తకానికి మూడు ప్యాకెట్లు ఇస్తామని కావలసిన రైతులు మూడు ప్యాకెట్లకు 5.022 చెల్లించాలన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర - రాప్తాడు : చదువుకున్న ప్రతి ఒక్కరూ విజ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలను వినియోగించుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి రమాదేవి సూచించారు. వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా శుక్రవారం రాప్తాడు గ్రంథాలయాన్ని ఆమె అకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేత కథల పుస్తకాలు చదివించడంతోపాటు కథలు చెప్పించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ప్రజలను మేలుకోలిపె జాగృత జ్యోతులుగా, సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, సాంఘిక ఉద్యమాలకు వ్యూహ నిర్మాణ స్థావరాలుగా గ్రంథాలయాలు దేదీప్యమానంగా వెలుగొందాయన్నారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఉద్యోగాల కోసం శిక్షణ పొందేందుకు అన్ని రకాలైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయ అధికారి వి.వీరనారాయణరెడ్డి, సహాయకురాలు ముత్యాలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుంతకల్లు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాద యాత్ర ఈనెల 15వ తేదీ నాటికి 100రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా లోకేష్‌బాబుకి సంఘీభావంగా పాదయాత్ర చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు.శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ 15వ తేదీన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని మస్తానయ్య దర్గా లో నారా లోకేష్ బాబు పేరు మీద ప్రత్యేక చదివింపులు చదివించి అనంతరం తీసుకుని అనంతరం పాదయాత్ర ప్రారంభమవుతుం దన్నారు. టిడిపి లీగల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు జి.వెంకటేష్,తలారి మస్తానప్ప, రంజాన్,కురుబ శివన్న, కురుబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అడంగల్లో చేర్చుకున్న వారి పేరులను తొలగించండి

విశాలాంధ్ర - శింగనమల : మండలంలో దేవాదాయ భూములు అసలైన కౌలు దారులకు ప్రభుత్వ రాయితీలు అందేలా చూడాలని వైఎస్ఆర్సి పి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్,వి నారాయణ, అధికారులను కోరారు. మండల పరిధిలోని సి. బండమీద పల్లి గ్రామంలో గోనిమడుగుల వెంకటర మణ స్వామి దేవాలయ భూములను, సర్వే నంబర్367లో గల 11ఎకరాల 16సెంట్ల భూమిని, అదే గ్రామానికి చెందిన ఐదు మంది వ్యక్తులు తమ పేరిట కంప్యూటర్ అడంగల్ లో చేర్చుకున్నారని, అందువలన ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను వారే అనుభవిస్తున్నారని, అయితే గత నాలుగు సంవత్సరాల నుండి సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ యాదవ్ దేవాదాయ శాఖకు గుత్త చెల్లించి భూమి సాగు చేస్తున్నాడని, అయితే అకాల వర్షాలు వల్ల పంట నష్టం జరిగితే, ప్రభుత్వం అందించే రైతు భరోసా కూడా తనకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. రెవిన్యూ అధికారులు స్పందించి కంప్యూటర్ అడంగల్ నుండి అక్రమంగా ఎక్కించుకున్న వారి పేర్లను తొలగించాలని వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులుఎన్వినారాయణడిమాండ్ చేశారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-విడపనకల్లు : విడపనకల్లు మండలం ఆర్.బి.కె నందు మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల జడ్పిటిసి హనుమంత, వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య హాజరుకావడం జరిగింది. ఈ సమావేశం నందు చర్చించిన అంశాలు సిబ్బంది కి తెలియజేశారు. ఈనెల 15వ తేదీ నుండి సబ్సిడీ వేరుశనగ పంపిణీ ప్రతి ఆర్ బి కే నందు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి వేరుశనగ నిల్వ కొరకు గోడౌన్స్ గుర్తించాలని ప్రతి ఆర్ బీకే లో వేరుశనగ నిల్వ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు గరిష్టంగా మూడు బ్యాగులు ఇస్తామని సమని తెలిపారు.. మన మండలానికి 1000 కింటాలు కే 6 రకం వేరుశనగకేటాయించారని తెలిపారు. ఒక క్వింటల్ పూర్తి ధర 9300 కాగా 40 శాతం సబ్సిడీ ధర 3720 ఫోను రైతు వాటా 5580 చెల్లించాలన్నారు. విత్తన నాణ్యతను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ అగ్రి అడ్వైజర్ మెంబర్స్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ చెక్ చేసి అన్లోడ్ చేసుకోవాలన్నారు. మొలక శాతం పరీక్షించాలన్నారు. ప్రతి ఆర్.బి.కె లో ఎరువులు నిల్వ చేసుకోవాలన్నారు డి ఏ పి యూరియా కాంప్లెక్స్ ఎరువులు వెంటనే తెప్పించుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

భీభత్సం సృష్టించిన గాలి వాన

విశాలాంధ్ర - విడపనకల్లు : గాలి, వాన ఒక్కసారి భీభత్సవం సృష్టించింది. రేకుల షెడ్ల ఇండ్లు, చెట్లు నేలమట్టం చేసింది. మండలంలో గురువారం రాత్రి భారీగా వీచిన గాలులతో కురిసిన అకాల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది.మండలంలోని డొనెకల్లు గ్రామంలో రేకుల షెడ్ల ఇండ్లు భారీగా వీచిన గాలి వానకు లేచిపోయాయి. గాలి వాన బీభత్సానికి ఇండ్ల పై రేకులు లేకుండా కొట్టుకుపోవడంతో నిలువ నీడ లేక బాధితులు నిరాశ్రయుల య్యారు. గ్రామాల్లో చెట్లు వేర్లతో సహా పడిపోయి విద్యుత్ తీగలు, కరెంట్ పోల్స్ సైతం గాలి వేగానికి అక్కడక్కడ దెబ్బతినగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.ఒక్కసారిగా జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. డొనేకల్లు హావళిగిల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రాత్రంతా చీకట్లోనే మగ్గాల్సిన పరిస్థితి శుక్రవారం గ్రామ సర్పంచ్ పి.ఎర్రమ్మ సురేష్ బాబు. వైఎస్సార్సీ సిపి నాయకులు రాంబాబు అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్యను పరిష్కారం.

అనుమతులు లేకుండా నడుపుతున్న ఎస్ఆర్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఎస్ఆర్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన బాట పట్టారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి,బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహించరాదని ప్రభుత్వ ఉన్నతాధికారులు పత్రికా ముఖంగా తెలియజేసినా ఆ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఎస్ ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లు చేస్తోందని ఆరోపించారు. విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను సైతం విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ అక్రమాలపై జిల్లా విద్యాశాఖ అధికారులకు సాక్షాలతో చూపించినా అధికారులు నోటీసులకు మాత్రమే పరిమితమయ్యారని ఏకరువు పెట్టారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎస్ఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని చర్యలు తీసుకోవడంలో సంభందిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓను తక్షణమే సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు,ఆర్.ఓ సురేష్ బాబు పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, నాయకులు వంశీ, మంజు, సమీర్, మారుతి, మనోహర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్ర, రాజేష్, ముస్తఫా, ఏఐఎస్బి నాయకులు నరేష్, అజయ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - శింగనమల : బుక్కరాయసముద్రం మండలం దుర్గం గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ రామాంజనేయులు పై అగ్రకులాల దాడిలోగాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంచాయితీ సర్పంచ్, వివరాల్లోకెళితే అనంతపురం జిల్లాశింగనమల ఎస్సీ నియోజకవర్గంబుక్కరాయసముద్రం మండలం దుర్గం గ్రామానికి చెందిన మాదిగ సర్పంచ్ రామాంజనేయులు ఇంటిపై పై అగ్రకుల దురహంకారులు విచక్షణా రహితంగా దాడి చేస్తూ స్పృహ కోల్పోయినా కూడా వదలని అగ్రవర్ణ కులాలుఈ విషయంపై పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిన్న ఆంజనేయులు మాట్లాడుతూ సర్పంచ్ రామాంజనేయులు ఇంటికి వచ్చి అగ్రకులాలు దాడి చేయడ కేవలం అతను దళితుడు కావడమే అతను చేసుకున్న తప్పా? అని ప్రశ్నించారు. ఇది ఎస్సీ నియోజవర్గమా లేదా అగ్రవర్ణాల కులాలకు చెందిన నియోజక వర్గమా? అనే విషయం మరోసారి తేట తెల్ల మయ్యిందనిఇదే కాకుండా శింగనమల ఎస్సీ నియోజకవర్గంలోనే దళిత సర్పంచులను మాదిగలను ఇబ్బందులు తలపెడుతూ దాడులు చేస్తూ వారిని మానసికంగా ఆర్థికంగా సమస్యలు సృష్టిస్తూనెట్టివేస్తూ పాపం కట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముమ్మా టికి ఈ నియోజకవర్గం అగ్రకుల పెత్తందార్ల దేనన్నారు. ఈదాడిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ నియోజకవర్గంలో రోజురోజుకు మాదిగలపై దాడులు హత్యలు హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు వెంటనే స్పందించి దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట పరంగా కఠిన శిక్షలు విధించి దళిత సర్పంచ్ కు భద్రత కల్పించవలసిందిగా జిల్లా పోలీసు అధికారులను కోరారు.

విశాలాంధ్ర-కూడేరు : సింగనమల ఎస్సీ నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండలం దుర్గం గ్రామానికి చెందిన మాదిగ సర్పంచు పై విచక్షణ రహితంగా దాడి చేస్తూ స్పృహ కోల్పోయిన కూడా శాంతించని అగ్రవర్ణ కులాలు సర్పంచ్ రామాంజనేయులు ఇంటికి వచ్చి దాడి చేశారు. దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. కేవలం అతను దళితుడు కావడంతోనే అతను చేసుకున్న తప్పు ఇది ఎస్సీ నియోజవర్గమా లేదా అగ్రవర్ణాల కులాలకు చెందిన నియోజకవర్గం అనే విషయం మరోసారి మరోసారి రుజువు అవుతున్నది ఇదే కాకుండా సింగనమాల ఎస్సీ నియోజకవర్గంలోని దళిత సర్పంచులకు ఇబ్బందులు తలపెడుతూ దాడులు చేస్తూ వారిని మానసికంగా ఆర్థికంగా సమస్యలు లోకి నెట్టివేస్తున్నారు. ఈ దాడిని పూర్తిగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా పోలీసు అధికారులు వెంటనే స్పందించి దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళిత సర్పంచ్ కు భద్రత కల్పించవలసిందిగా డిమాండ్ చేశారు.

ప్రజాస్వామిక హక్కును కాలరాసే జీవో నెంబర్ వన్‌ను కొట్టివేయడంపై సీపీఐ హర్షం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే విధంగా ఎపిలో వైసిపి ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీవో నెంబర్ వన్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సీపీఐ జిల్లా నేతలు హర్షం తెలియజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ తో కలసి జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తూ గళమెత్తిన ప్రతిపక్షాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇరుకున పెట్టే విధంగా తీసుకొచ్చిన అప్రజాస్వామిక జీవో నెంబర్ వన్ ను హైకోర్టు కొట్టవేయడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునే క్రమంలో ప్రతి పక్షాలు ప్రజా సంఘాలు సభలు,సమావేశాలు ధర్నాలు, నిరసనలు నిర్వహించకుండా సీఎం జగన్ వారిని అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం కోసమే జీవో నెంబర్ వన్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చీకటి జీవో ను అమలుచేయడం సీఎం జగన్ తన నిరంకుశ పాలనకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. 1861లో బ్రిటిష్ ప్రభుత్వం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెచ్చిన జీవోను వారే అమలు చేయలేక పోయారని అయితే ఎపిలో సీఎం జగన్ ఆ చీకటి జీవో ను సరికొత్తగా విడుదల చేసి ప్రజా కంఠకుడుగా మారాడని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అలాంటి దుర్మార్గమైన జీవో ను శాశ్వతంగా రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణ వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు బడుతూ ప్రజల పక్షాన గతంలో హైకోర్టులో పిల్ వేయడం జరిగిందని స్పష్టం చేశారు.కోర్టు విచారణ అనంతరం జీవో నెంబర్ ఒకటిని కొట్టివేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సంపూర్ణంగా స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల మనోభావాలను గౌరవించాలని హితవు పలికారు. ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడేపద్ధతిలో హైకోర్టు తీసు కున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జాఫర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

శింగనమల : వామపక్ష ప్రతి పక్ష పార్టీలను అడ్డుకునే చీకటి జీవో నెంబర్ ఒకటి నిరద్దు చేయడం హర్షణీయమని సిపిఐ శింగనమల మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఒక ప్రకటనలో ఖండించారు.

పుట్లూరు : వామపక్ష పార్టీలను అడ్డుకునే చీకటి జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దయ్య లు తెలియజేశారు. శుక్రవారం జీవో నెంబర్ ఒకటిని హైకోర్టు రద్దు చేయడం శుభ పరిణాయమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా హర్షం వ్యక్తం తెలియజేశారు.

ఆత్మకూరు : మండల వామపక్ష ప్రతి పక్ష పార్టీలను అడ్డుకునే చీకటి జీవో నెంబర్ ఒకటి నిరద్దు చేయడం హర్షణీయమని సిపిఐ ఆత్మకూరు,మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆంక్షలు అని విధిస్తున్నావ్ నీవు జీవో నెంబర్ వన్ తెచ్చిన సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ దీనిపైన పోరాడి హైకోర్టుకి వేసి జీవో నెంబర్ వన్ రద్దు చేయడం ఎంతో శుభ పరిమాణం అని పేర్కొన్నారు.

డెంగీ యాక్షన్ ప్లాన్ అమలు చేయండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలో డెంగీ వ్యాధిని కట్టడి చేసేందుకు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మునిసిపల్ కమిషనర్లు, పంచాయతీ,వైద్య శాఖల అధికారులతో జిల్లా స్థాయి కీటక జనిత వ్యాధుల నివారణ సమన్వయ కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగీ దోమలు వృద్ధి చెందే ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నీరు నిలిచినప్పుడు మలేరియా దోమలు వృద్ధి చెందితే కప్పి ఉంచిన నీళ్లలో డెంగీ దోమలు అధికమౌతాయన్నారు.పూర్తిగా పగల గొట్టని కొబ్బరి చిప్పలు, పాత టైర్లలో నిలిచిన నీళ్లు, మూసిఉన్న డ్రైనేజీ కాల్వలలో డెంగీ దోమలు శరవేగంగా వృద్ధి చెందుతాయన్నారు.ఈ విషయంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని, ఎప్పటికప్పుడు మురికికాల్వలను పరిశుభ్ర పరుస్తూ పారిశుద్ధ్య డ్రైవ్ లు నిర్వహించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను అదేశించారు.డెంగీ కేసులు కనిపించిన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా గ్రామాల్లో పర్యటించే డాక్టర్లు, వైద్య సిబ్బంది డెంగీ వ్యాధి ప్రబలే విధానం గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మహిళలకు డెంగీ గురించి అవగాహన కల్పించే బాధ్యత డీఆర్డీఏ, మహిళా శిశు సంక్షేమ శాఖలు తీసుకోవాలని వారి బృంద సభ్యులు నిర్వహించే ప్రతి సమావేశంలో ఈ అంశాన్ని ఒక అజెండాగా చేసుకుని డెంగీ వ్యాధితో పాటు ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించటంలో మహిళా శిశు సంక్షేమశాఖ, గనులు, పరిశ్రమల శాఖ, మత్య శాఖ భాగస్వామ్యం కావాలన్నారు. వాలంటరీ ఆర్గనైజేషన్స్, ఇతర ఎన్ జీ ఓ ల సహకారం తీసుకోవాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో డెంగీ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యా శాఖ, సంక్షేమ శాఖల అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, మునిసిపల్ ఆర్డీ పీవీఎస్ఎస్ మూర్తి, డీఎంహెచ్ఓ వీరబ్బాయి, డీపీఓ ప్రభాకర రావు, నగర మునిసిపల్ కమిషనర్ రమణా రెడ్డి, డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజ రావు, మరియు ఇతర మునిసిపాలిటీల కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు నియంత్రణ పై అవగాహన

విశాలాంధ్ర - ఆత్మకూరు : జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జాకీర్ హుస్సేన్, సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో సిగరెట్ , పొగాకు ఉత్పత్తుల చట్టం సిఒటిపిఏ -2003 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఒటిపిఏ - 2003 చట్టం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధించబడుతుందని వారు పేర్కొన్నారు. అదే విధంగా విద్యాసంస్థలకు చుట్టు ప్రక్కల వంద గజాలలోపు ఎలాంటి పొగాకు ఉత్పత్తులను అమ్మరాదనీ వాటిని నిషేధించడం జరిగిందనీ తెలిపారు. ఇందుకు అతిక్రమించిన వారు శిక్షార్హులన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు సంబంధించిన పదార్థాలు అమ్మ రాదు వారిచేత విక్రయించరాదనీ తెలిపారు. సిగరెట్, బీడీ, గుట్కా, పాన్ మసాలా, ఖైనీ, వాడటం వలన ప్రాణాంతకమైన క్యాన్సర్, గుండె సంబంధిత జబ్బులు ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటివి సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు హాజరై, చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ మరియు పోలీస్ వారి సహకారంతో ఇప్పటివరకు అనంతపురం జిల్లాలో 6 లక్షలా 84వేల రూపాయలు చలానా రూపంలో ఫైన్ విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బి ఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, (ఆర్15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన శుక్రవారం పరిపాలన భవనంలో విడుదల చేశారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్ పరీక్షలకు 2,320 మంది హాజరవ్వగా, 1,829 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 78.84% శాతం పాసయ్యారని తెలిపారు. విద్యార్థులు 927 మంది హాజరవ్వగా, 607 (65.48% శాతం) మంది విద్యార్థులు పాసయ్యారు. విద్యార్థినులు 1,393 మంది హాజరవ్వగా, 1,222 (87.72% శాతం) మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.ఈ పరీక్ష ఫలితాలకు సంబంధిత రీకౌంటింగ్ పోటో కాఫీ మరియు చాలెంజ్ వాల్యూయేషన్ నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని, వీటిని రేపటి నుండి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19) పరీక్షకు సంబంధించిన అడ్వాన్స్ సప్లిమెంటరీ నోటిఫికేషన్ ను జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 25 నుండి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి పేర్కొనారు. వీటితో పాటు ఏం ఫార్మసీ మొదటి సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్ సప్లిమెంటరీ,మొదటి సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ , రెండవ సెమిస్టర్ (ఆర్21),(ఆర్17)సప్లిమెంటరీ పలితాలనువిడుదలచేశారు.రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, డి ఏ పి ఆచార్య వి. సుమలత డిఈ ఆచార్య ఇ. కేశవ రెడ్డి, కంట్రోలర్ ఆచార్య బి. చంద్రమోహన్‌రెడ్డి, అడిషినల్ కంట్రోలర్స్ డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి,ఆచార్య కె.జయలక్ష్మి,డాక్టర్‌జితేంద్రగౌడ్,డాక్టర్‌శ్రీధర్, డిప్యూటరిజిస్ట్రార్లుయన్.మధుసూధనరెడ్డి,యస్.రంగానాయక్ పాల్గొన్నారు.

29 నుంచి మహిళలకు కుట్టు మిషన్ పై శిక్షణ

విశాలాంధ్ర - ఆత్మకూరు : రూడ్ సెట్ సంస్థలో నిరుద్యోగ గ్రామీణ మహిళలకు ఈనెల 29నుంచి ఉచితంగా కుట్టుమిషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రూట్ సెట్ సంస్థ డైరెక్టర్ లోకనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు, ఉచిత భోజనం, కల్పిసామన్నారు. 19నుంచి 35ఏళ్ల వయసు ఉన్నవారు అర్హులన్నారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారుచేసుకోవాలన్నారు. వివరాలకు 08554-255925,9440905479కు సంప్రదించాలన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనంతపురము శాసన సభ సభ్యులు అనంత వెంకట రామి రెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర పాలక మేయరు వసీం సలీం, జిల్లా యస్.పి. కె శ్రీనివాస రావు, నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు, ఆసుపత్రిసుపరింటెండెంట్,ఆర్‌యంఓలు పాల్గొన్నారు. మొదటగా ఆసుపత్రి ప్రాంగణంలో ఫ్లోరెన్స్ నైటెంగేల్ విగ్రహా ఆవిష్కరణ చేసి అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ...అంతర్జాతీయ నర్సుల దినోత్సవం రోజున ఫ్లోరెన్స్ నైటెంగేల్ విగ్రహావిష్కరణ చేయండం చాలా సంతోషకరమని, సేవే ప్రధాన ధేయంగా పని చేస్తున్న ప్రతి నర్సు కూడా గత కరోనా సమయంలో ఫ్రంట్ వారియర్స్ లాగా ఉండి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎంతటి గొప్ప సేవలు అందించారో మనం అందరం చూశాం. నర్సులందరికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు మరియు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా శ్రీ యుగంధర్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, సుపరింటెండెంట్ మంజుల , ఆసుపత్రి సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 13, మే 2023

వైసీపీలో వర్గ పోరు

విశాలాంధ్ర-చిలమత్తూరు : వైకాపాలో వర్గ విభేదాలు తో మరోసారి తారా స్థాయికి చేరాయి. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు ఉండడంతో వర్గ పోరు మొదలైంది. నాయకులు మధ్య సమన్వయం లేకపోవడంతో మరింత వర్గ పోరు జరుగుతాఉంది. అయితే మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగవలసిన సర్వసభ సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో రామ్ కుమార్ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ కోరం లేకపోవడంతోనే రేపటికి వాయిదా వేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశం ఆరవ సమావేశం అని వెల్లడించారు. 15 మంది ఎంపీటీసీలు ఉండగా నలుగురు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, నాగమణి, కవిత, సన్నం ఉస్మా మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 11 మంది గైర్హాజరు కావడంతో వాయిదా వేసామన్నారు. అనంతరం సమావేశానికి సర్పంచులు, అధికారులు కొంతమంది మాత్రమే హాజరయ్యారు. మిగిలిన అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీడీవో రేపటికి సమావేశం వాయిదా వేయడంతో అధికారులుకు సమావేశం తలనొప్పిగా మారింది. సెలవు రోజుల్లో సమావేశం నిర్వహించడంతో అధికారులు మండిపడుతున్నారు. శనివారం అయినా ఈసర్వసభ్య సమావేశం జరుగుతుందా లేదాఅని నాయకుల్లో అధికారుల్లో ఉత్కంఠం నెలకొంది.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర - పుట్టపర్తి : హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జీవో నెం.1ని సవాల్ చేస్తూ హైకోర్టు పిటిషన్ దాఖలు చేశాడన్నారు. ప్రాథమిక హక్కులకు విఘాతంగా జీవో నెంబర్ 1ఉందని ఏపీ హైకోర్టు దానిని కొట్టి కొట్టివేసింద న్నారు. రాష్ట్రంలో సభలు, రోడ్ షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధించడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో రోడ్ షోలను ర్యాలీలు చేసుకునే హక్కు ప్రజా సంఘాలకు పార్టీలకు ఉంటుందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జీవో నంబర్ ఒకటి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా ప్రభుత్వం జీవో నెం.1 జారీ చేశారన్నారు.ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు సరైన గుణపాఠం చెప్పింది అన్నారు.

పెనుకొండ: పెనుకొండ లోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను, రాజ్యాంగ భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేందుకు రాష్ట్ర ప్రభుత్వము తీసుకొని వచ్చిన జీవో నెంబర్1 హైకోర్టుకొట్టివేత ప్రజాస్వామ్య శక్తుల విజయం ఈ జీవో నెంబర్ ప్రజాస్వామ్యబద్ధంగా లేదని నిరంకుశత్వం పాలనకు ప్రజాస్వామ్యంలో హిట్లర్, ముసోలియన్ వంటి నియంత పాలనకు అద్దం పట్టే విధంగా ఉందని ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని ఉద్దేశంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వేసిన పిటీషన్ను శుక్రవారం రాష్ట్ర హైకోర్టు కొట్టి వేసిందని, దీనివల్ల ప్రజాస్వామ్యతంగా రాష్ట్రంలో సభలు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని ప్రశాంతంగా నిరసన తెలిపే హక్కు ప్రజలకు ప్రతిపక్షాలకు ఉందనే ఉద్దేశంతో ఉద్యమాలు చేయడం ప్రభుత్వాన్ని కళ్ళు తెరిచే విధంగా ఉద్యమాలు చేసిన నిబంధనలు ఉండకూడదు అనే ఉద్దేశంతో సిపిఐ రామకృష్ణ వేసిన పిటీషన్ను పూర్తిగా విచారణ చేసిన అనంతరం కొట్టి వేయడం శుభపరిణామం అని ఇది రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు విధంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, శ్రీరాములు, మాజీ సర్పంచ్ ప్రసాద్, త్రివేంద్ర నాయుడు ,మావుటూరు గోపాల్ ,బాబుల్ రెడ్డి, మారుతి, వాసుదేవరెడ్డి, షాలు బాషా, సనావుల్లా, నిసార్, ఫయాజ్, రమేష్, హేమంత్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఆమడగూరు:మండలం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లకు ఈ నెల 15వ తేది నుండి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.పీ.సీ. బై.పీ.సీ.సీ. ఈసీహెచ్ఈసీ గ్రూపుల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో పదవతరగతి పాసైన ఆమడగూరు,ఒడిసి, గోరంట్ల, కదిరి రూరల్ విద్యార్థులు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు నేడులో భాగంగా కళాశాలలో మెరుగైన సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉత్తమ ఫలితాలు,పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ, ఆర్థికంగా ఫీజు కట్టలేని విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, దాతల సహకారంతో వారి ఫీజులు కట్టడం,ఆర్థికంగా వెనుక బాటు ఉన్న పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ , మినరల్ వాటర్ సౌకర్యం, మంచి మార్కులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక ప్రోత్సాహకాలు ,ఇలా గ్రామీణ విద్యార్థులకు కళాశాల ఒక గొప్ప వారం అని ఆయన పేర్కొన్నారు. ఆణిముత్యం ,గొప్పవరం అయిన ఆమడగూరు కళాశాల లో చేర్పించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కు వచ్చి వివరాలు పొందవచ్చు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ :9491829149 కు సంప్రదించాలని కోరారు.

నల్ల తుమ్మ చెట్లు వేలం పాట

విశాలాంధ్ర-ఎన్ పి కుంట: నంబుల పూలకుంట పంచాయతీలోని రెడ్డివారి పల్లి గ్రామంలో ఉండే కొత్త కుంట వద్ద 96 నల్ల తుమ్మ చెట్లను ఈనెల 15న సోమవారం వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ అంజనమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నల్ల తుమ్మ చెట్ల వేలంపాటలో పాల్గొనేవారు రూ.10 వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తుమ్మ చెట్ల వేలంపాటపై సందేహాలు ఉంటే గ్రామ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు.వేలంపాటను స్థానిక సచివాలయంలో నిర్వహించినట్లు తెలిపారు.

వాల్మీకి జోలికి వస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గంలో ఇకపై వాల్మీకిల జోలికొస్తే సహించేది లేదని ఖబర్దార్ అంటూ వైసీపీ నాయకులకు వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర పోతుకుంట లక్ష్మన్న,బొట్టు కృష్ణ, పూజ మొబైల్ సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 31 వ వార్డు ఐటీడిపి అధ్యక్షుడు వాల్మీకి కులస్తుడు వీరయ్య పై కొందరు వైసీపీ నాయకులు దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. అయితే వైసీపీ నాయకులు వాల్మీకులను టార్గెట్ చేసుకొని వారిపై దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారి హితవు తెలిపారు. పద్ధతి మార్చుకోకపోతే వాల్మీకులందరూ ఐక్యంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. అనంతరం నూతన డిఎస్పి శ్రీనివాసుల్ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి నియోజకవర్గంలో జరుగుతున్న దాడులపై తమకు న్యాయం చేయాలని తెలుపుతూ వినతి పత్రాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో చీమల రామాంజి, చీమల నాగరాజు, జంగం నరసింహులు, టైలర్ గోపాల్ ,మండల సురేష్, మరుస హరి,, పూలకుంట్ల మహేష్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - రొద్దం : సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం తన ప్రభుత్వ కార్యాలయాలు ఆకస్మికతనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది హాజరువివరాలు ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ తో ఆరాధతీశారు. ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛంద డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు ఇదివరలో కురిసిన భారీ వర్షాలకు రొద్దం పెద్ద చెరువు మరువకట్ట పూర్తిగా దెబ్బతిని, మరలా భారీ వర్షాలు కురిస్తే మరువ కట్ట తెగిపోతుందని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్కు నివేదించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల స్టాక్ ను పరిశీలించారు. కస్తూరిబాబాలికల గురుకుల పాఠశాలలో 10 వ తరగతిఇంటర్ తప్పిన హామీవిద్యార్థుల శిక్షణా తరగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంజనేయులునాయక్, ప్రిన్సిపల్ నాగరత్నమ్మ, ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

మృతదేహాలకు ఉచిత సేవలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మదరస-ఏ-కాసి ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం మృతదేహాలకు ఉచితంగా గుసుల్ స్నానం సేవలను అందించడం జరుగుతుందని ఫౌండర్ అండ్ చైర్మన్ ఫారూఖ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ పట్టణము లేదా గ్రామీణ ప్రాంతాల ముస్లింలు ఎవరైనా చనిపోతే వారి మృతదేహా లకు గుసు స్నానం సేవలను ధర్మవరం లోని కోట నందుగల మదరసా- ఏ- కాశీ ఊలుం ట్రస్ట్ ఆధ్వర్యంలో తప్పనిసరిగా అందించబడునని తెలిపారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం విద్యార్థులకు ఇస్లాం మత బోధనలతో పాటు ఉర్దూ, అరబిక్కు, తెలుగు, ఇంగ్లీష్, మాధ్యమాలలో శిక్షణ ఇచ్చి, వారికి కావలసిన నాణ్యమైన భోజనం వసతి కూడా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నిస్సహాయ స్థితిలో ఉన్న పేద కుటుంబాలకు కూడా మా సేవా కార్యక్రమాలను మరింతగా విస్మర్తిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9491362043 కు గాని 9032220082 కు సంప్రదించాలని తెలిపారు.

మా భూముల్లో మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - లేపాక్షి : ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా మా

భూములను తక్కువ ధరలకే కొనుగోలు చేసి పరిశ్రమల నిర్మించుకున్న కుశలవా ఆర్గానిక్ యాజమాన్యం నుండి మాకు న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం భూములు కోల్పోయిన రైతులతో కలిసి తహసిల్దార్ బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ కొనుగోలు చేసిన భూముల్లో అసైన్మెంట్ భూములు ఉన్నాయని. వాటిని అమ్మకాలు చేసిన కొనుగోలు చేసిన చట్టరీత్యా నేరం అన్నారు. వెంటనే ఆ భూముల పై ప్రత్యేక దృష్టి పెట్టి దళితులకు న్యాయం చేయాలని. అధికారులకు తెలియజేశారు.

రాజకీయ ఉద్యమానికి లేపాక్షి సంసిద్ధం

- నేటి నుండి శిక్షణా తరగతులు
- హాజరు కానున్న రాష్ట్ర నాయకులు, మేధావులు



విశాలాంధ్ర - లేపాక్షి : ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ప్రజా సంక్షేమానికి కట్టుబడి వున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన సత్యసాయి జిల్లాలోని ప్రాచీన పురాతనమైన చరిత్ర కలిగిన లేపాక్షిలో శని. ఆది. సోమవారాలల్లో రాజకీయ శిక్షణా తరగతులను పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. శనివారం ఉదయం 11 గంటలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం మార్క్సిజం వాటి మూల సూత్రాలపై కామ్రేడ్ పి.జనార్ధన్ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం రాజకీయ అర్థశాస్త్రంను కామ్రేడ్ కుమార్రెడ్డి వివరించడం జరుగుతోంది. 14వ తేదిన భారతదేశ సంస్కృతి కామ్రేడ్ సోమసుందర్,కులమతం వర్గం, వర్గ పోరాటాలపై కామ్రేడ్ రమేష్ తెలియజేయడం జరుగుతుంది. మధ్యాహ్నం భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యక్రమంంలో కామ్రేడ్ జేవి.సత్యనారాయణమూర్తి పాల్గొంటారు. సాయంత్రం పార్టీ నిర్మాణం, నిభందానవళి కామ్రేడ్ కె.రామాంజినేయులు అవగాహన కల్పించడం జరుగుతుంది. 15వ తేదిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్ట్ పార్టీ పాత్ర నాగసుబ్బారెడ్డి తెలియజేస్తారు. అనంతరం దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, సీపీఐ పాత్రపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం సత్యసాయి జిల్లా నైసర్గిక విశ్వరూపం, అభివృద్ధిపై సీపీఐ పాత్రపై జిల్లా కార్యదర్శి వేమయ్య చివరిగా ప్రసంగిస్తారు. అయితే ఈ శిక్షణా తరగతులకు జిల్లాలోని 30 మండలాల్లో ఉన్న సీపీఐనాయకులు,కార్యకర్తలు 400మందికి పైగా పాల్గొని ఈ రాజకీయ పోరాటాలకు సంసిద్ధం కావాల్సి వుంది.

చట్టసభల్లో ప్రశ్నించే స్థానమే మా లక్ష్యం

స్వతంత్ర ఉద్యమం నుండి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి వీరమరణం పొందిన అమర వీరులకు నివాళులు అర్పించి నూతన జిల్లాలో మొట్టమొదటి సారిగా నూతన ఉత్తేజంతో రాజకీయ తరగతులు నిర్వహించి జిల్లాలోని సీపీఐ కార్యకర్తలను చట్ట సభల్లో అడుగు పెట్టే విధంగా రాజకీయ అవగాహన పెంపొందిచేందుకు ఎంతోమంది ఉద్యమరాజకీయ నాయకులను ఈ వేదిక పైకి ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి వేమయ్య పేర్కొన్నారు.

25 ఏళ్ల నా పోరాటం ఫలించింది....: మండల కార్యదర్శి శివప్ప ఎన్నో ఏళ్లుగా ప్రజాసమస్యలపై పోరాటాం చేస్తు పార్టి నీడలో 25ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికి నూతనంగా ఏర్పాటైన జిల్లాలో లేపాక్షిలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించడం ఆనందంగా వుందని, జిల్లాలోని సీపీఐ నాయకులు,కార్యకర్తలు అనుబంద సంఘాలు ఆశ,అంగన్వాడి కార్యకర్తలు, రాజకీయ మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా తరగతులకు పెద్ద ఎత్తును ఏర్పాట్లుకు సహకరించిన పార్టి నాయకులకు లేపాక్షి ప్రజలకు రుణపడి వుంటానని ఆయన తెలియజేశారు.

లేపాక్షి మహాద్భుతమే...: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏకశిలా నంది, దుర్గా, వీరభద్రస్వాముల పురాతన కట్టడాలతో రూపురేఖలు దిద్దుకున్న లేపాక్షి ఆలయం మహాద్భుతం కావడంతో లేపాక్షి పట్టణంలోని ఆరోజే హెచ్ ఫంక్షన్ హాల్లో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తుండడంతో మంచి గుర్తింపుతో పాటు భారతీయ సంస్కృతి సంప్రాదాయాలకు నిలయంగా వున్న ఈ ప్రాంతంలో అవగాహనకు కార్యక్రమంకు రావడం జిల్లాలోని సీపీఐ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు రాయితీ సౌకర్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: వ్యవసాయ రైతులకు వేరుశనగ కు 40 శాతం రాయితీని పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని గొట్లూర్ రైతు భరోసా కేంద్రము లో వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేరుశనగను ధర్మవరం మండలమునకు 6000 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందని తప్పనిసరిగా 40 శాతం రాయితీని రైతులకు ఇస్తామని వారు తెలిపారు. ఈ పంట నమోదు ఖరీఫ్-2023 కాలములో పంట వేసిన రైతులు తమ ఆర్బికే కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. దీనివలన పంటల బీమా పథకము, వడ్డీ లేని రుణము,పెట్టుబడి రాయితీకి రావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంట విషయంలో దిగుబడి ను వ్యవసాయ అధికారుల ద్వారా తగిన సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి పుట్టపర్తి వైవి సుబ్బారావు, జిల్లా మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వారు ధర్మవరంలో వేరుశెనగ విత్తన శుద్ధి యూనిట్లను కూడా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాల గుండ్లపల్లి కిషన్ రెడ్డి, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి పద్మావతి, జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులువిద్యావతి, సహాయ సంచాలకులు, ధర్మవరం జి. కృష్ణయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి, ఉద్యాన శాఖ అధికారి, వ్యవసాయ అధికారి, రైతు భరోసా వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

19న మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రామగిరి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం నాయకులు మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్ లింగ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడా మైదానం ను శుక్రవారం పరిశీలించారు. రాప్తాడు ధర్మవరం నియోజకవర్గాల పరిధిలోని మండల కేంద్రాలలో నిర్వహించబోయే క్రికెట్ టోర్నమెంటును జయప్రదం చేయాలని రామగిరి మండలం తెలుగుదేశం నాయకులు విజ్ఞప్తి చేశారు. రామగిరి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా క్రికెట్ టోర్నమెంటు క్రీడా విధానమును వారు పరిశీలించారు.ఈనెల 19వ తేదీన జరగబోయే క్రికెట్ ప్రారంభోత్సవానికి మండలంలోని ప్రతి ఒక్క యువత క్రీడాకారులు మరియు పరిటాల అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. క్రికెట్ మ్యాచ్ ఆడల్చినవారు ఎంట్రీ చివరి తేదీ 15 /5 /2023 సోమవారం సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మండల స్థాయిలో గెలిచిన వారికి 10000 రూపాయలు, క్రికెట్ కిట్ ఇవ్వడము జరుగుతుందన్నారు. సూపర్ లీగ్ లో గెలిచిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50,000 వెలు, మూడో బహుమతి 25000 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రామగిరి మండల ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ అయిన ఎల్ శ్రీధర్ నాయుడ టోర్నమెంట్ కార్యక్రమానికి కమిటీ సభ్యులను నిర్ణయించడం అయినది. కమిటీ సభ్యులుగ కె కుమార్, ఈ విజయ్ కుమార్, బి చాంద్ భాషా, బి కుమార్ , మురళిలను నియమించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కన్వీనర్ సుధాకర్ తో పాటు మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, పరిటాల యూత్ పాల్గొనడం జరిగినది.

ఆహారం సక్రమంగా పంపిణీ చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పౌష్టిక ఆహారమును అంగన్వాడీ కేంద్రాలలో సక్రమంగా పంపిణీ చేయాలని ఆరోగ్య శాఖ అధికారి ఎస్. వి. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని ముచ్చురామి గ్రామములో గల అంగన్వాడీ సెంటర్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అంగన్వాడికి సంబంధించిన రికార్డ్స్ లను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలకు ఐరన్ సిరప్పు మరియు పౌష్టిక ఆహారము సక్రమంగా అందుతోందా లేదా అని వారు నేరుగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి గ్రామంలో సందర్శించి ఫ్రైడే ఫ్రైడే గా తీరును వారు పరిశీలించారు. తదుపరి ఫ్రైడే డ్రైడే ఆవశ్యకతను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వి సాల్మన్, మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ ,లక్ష్మీ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కళావతి, సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, ఆరోగ్య విస్తరణాధికారి శివయ్య, హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరాముడు, కామేశ్వరి, ఏఎన్ఎం. వరలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి నందిని, హెల్త్ అసిస్టెంట్లు ఆంజనేయులు, సత్యనారాయణ, అంగన్వాడి వర్కర్ నవనీత తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్లమా కోర్సులలో ప్రవేశాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆంధ్రప్రదేశ్-విజయవాడలోగల భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోల్ కెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారు 2023-24 విద్యా సంవత్సరానికి గాను డిప్లమా తో పాటు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సులకు విద్యార్థులను నుంచి ఆన్లైన్ విధానములో వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చునని అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ ఆర్.శ్రీను పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓ పత్రిక ప్రకటనలో పలు వివరాలను వెల్లడించారు. మూడు సంవత్సరాల వ్యవధి గల డిప్లమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సులకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, అదేవిధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులేనని తెలిపారు. అదేవిధంగా రెండు సంవత్సరాల వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ కోర్సు కు బీఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలని, అదేవిధంగా బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న విద్యార్థులు కూడా అర్హులేనని వారుతెలిపారు.ఎస్సీ అండ్ ఎస్టీ- విద్యార్థులు 250 రూపాయలు, ఓ బి సి అండ్ జనరల్ విద్యార్థులు 500 రూపాయలు ఆన్లైన్లో రుసుము చెల్లించి ఈనెల 28వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తదుపరి విజయవాడ అనంతపురం కేంద్రాలలో జూన్ 11వ తేదీ ఆదివారం నాడు సిపెట్ ప్రవేశ పరీక్షలు కూడా ఆన్లైన్లోనే జరుగుతాయని తెలిపారు. అంతేకాకుండా ఏపీ జ్ఞానభూమి వెబ్సైట్ ద్వారా నిబంధనలను అనుసరించి అర్హులైన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సదుపాయం కూడా కలదని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ సదుపాయం కూడా కలదని తెలిపారు. పై అన్ని కోర్సులకు ప్లాస్టిక్ అండ్ అనుబంధ సంస్థలలో క్యాంపస్ ఎంపిక ద్వారా దేశ, విదేశాలలో ప్లాస్టిక్ వస్తువుల తయారీ మౌల్డ్ తయారీ టెస్టింగ్ అండ్ క్వాలిటీ నిర్ధారణ రంగాలలో మంచి ఉద్యోగ అవకాశములు కూడా ఉంటాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 6300147965.. శ్రీను ను సంప్రదించగలరని తెలిపారు.

వివాహానికి హాజరైన మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి కళ్యాణ

మండపంలో పూలు కుంట పల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త నంజప్ప కుమారుని వివాహానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా, చావైనా ,పుట్టుకైనా, వివాహమైన మీకు అండగా నేనున్నానంటూ నిత్యం ప్రజలను ఆదుకుంటున్న గొప్ప మహోన్నతమైన వ్యక్తిని మాజీ మంత్రిని కొనియాడారు. మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డం నరసింహమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్

నందు శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పద్మలత నర్సుల సేవా కార్యక్రమాలను వారు కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో నర్సులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవా నిరీతిని చాటారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజల వద్ద అధికారుల వద్ద, మంచి గుర్తింపును పొందడం సంతోషదాయకమని తెలిపారు. వైద్యులు నజీర్ మధుసూదన్, ఇందులేఖ, మాధవి, ఏవో ఉదయ్ కుమార్, ఎస్ ఓ సంపత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున, వెంకటరమణ, హెడ్ నర్సులు. పూర్ణచంద్ర, మేరీ సరళ, నిర్మల, లతాలు తోపాటు స్టాఫ్ నర్సులు కళ్యాణి, విజయలక్ష్మి, జయశ్రీ, రజియా, మేటర్నిటీ అసిస్టెంట్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వాల్మీకులను ఆదుకోవడంలో విఫలమైన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలోనే వాల్మీకులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైనదని టిడిపి జిల్లా వాల్మీకి సాధికారిక కమిటీ కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. కొత్తచెరువు లోనే వాల్మీకి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో వాల్మీకుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి 120 కోట్లు కేటాయించారన్నారు. ఈ ప్రభుత్వంలో ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఎలాంటి నిధులు ఇవ్వలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారన్నారు. ఈ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా తిరిగి తీర్మానం చేసి వాల్మీకులను మభ్యపెడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు బండ్లపల్లి రాజు, సుబ్బరాయుడు, బుగ్గన, డ్రైవర్ కేశప్ప, నారాయణస్వామి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా

విశాలాంధ్ర - అగళి : సంక్షేమ పథకాలతో పేదలకు కొండంత భరోసఅని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని పి. బ్యాడిగేర గ్రామంల్లో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమానికి నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి ఇంటింటా వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధి పొందిన బుక్ లెట్ ను లబ్ధిదారులకు అందించారు. తన ఇంటికి జగన్ పాలనలో రెండు మూడు సంక్షేమ పథకాలు లబ్ధి పొందామని ప్రజలు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ వైద్యశాల నందు నారాయణ సేవలో భాగంగా శుక్రవారం పరిసర గ్రామీణ గర్భిణీ స్త్రీలు, వైద్య పరీక్షల కొరకు హాస్పిటల్ కి వచ్చి, వైద్య పరీక్షల అనంతరం వారు, వారి సహాయకులకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు అనారోగ్యంతో వచ్చిన వారందరూ ఆకలి దాహముతో తిరిగి వారి ఊర్లకు వెళ్ళరాదని ఉద్దేశంతో నారాయణ సేవలో భాగంగా 100మందికి అన్నదానము, వాటర్ పాకెట్లను, అందజేసినారు. ఈ కార్యక్రమానికి నాగ సుధా, ఏనుముల నగేష్ జన్మదిన సందర్భంగా సహకరించి, సేవలో పాల్గొన్నారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకు, సేవలో పాల్గొన్న సత్యసాయి సేవాసమితి సభ్యులకు సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గాలి వానకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గోరంట్ల: మండలం పరిధిలో గురువారం సాయంత్రం విపరీతమైన గాలి, వాన కారణంగా గడ్డం తండా నివాసి సోమ్లు నాయక్ రమేష్ నాయక్ రేకులతో నిర్మించుకున్న ఇంటిలో నిద్రిస్తూ ఉండగా విపరీతమైన గాలులకు మిద్దే పైన ఉన్న రేకులు ఎగిరిపోయి రేకుల పైన ఉంచిన సిమెంట్ పెళ్ళలు రమేష్ తల పైన పడగ రక్త గాయం అయి అక్కడిక్కడేమృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హిందూపురం పార్లమెంటు టిడిపి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప గడ్డం తాండ కు వెళ్లి రమేష్ నాయక్ పార్టీవదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి మృతి చెందిన రమేష్ నాయక్ భార్యకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

నూతన డిఎస్పి ని కలిసిన నాయకులు

విశాలాంధ్ర-పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వాసుదేవన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వారాధి గారి చెన్నకేశవులు,అమ్మినేని కేశవ నాయుడు,కంబాలపర్తి ప్రకాష్ నాయుడు,ఆరో వార్డు ఇంచార్జ్ బేకరీ నాయుడు,లక్ష్మీ నరసింహ,అంజి,సుధాకర్,సాయి ప్రసాద్,హరి పాల్గొన్నారు.